https://www.sreechakranews.com
# శ్రీచక్ర

సంపుటి 7 | సంచిక 255 | కర్నూలు | మంగళవారం, 30 జనవరి 2024 SREECHAKRA TELUGU DAILY పేజీలు 08 | వెల రూ. 5.00
Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# వైసీపీ పని ఖాళీ అయ్యింది

- పోటీ చేయాలంటేనే జంకుతున్న ఎమ్మెల్యేలు
- వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన విజయం ఖాయం
- రాజమండ్రి రా..కదలిరా సభలో చంద్రబాబు






రాజమండ్రి, జనవరి29(శ్రీచక్ర) :

రాష్ట్రంలో ఎన్నికలు అయిపోగానే వైసీపీ ఖాళీ అవుతుందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. వైసీపీలో తిరుగుబాటు మొదలైందని.. ఆ పార్టీ నుంచి పోటీ చేయాలంటేనే ఎమ్మెల్యేలంతా భయపడతున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఐదేళ్లలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ఏనాడూ శ్రద్ధ పెట్టలేదని విమర్శించారు. వైసీపీని గద్దె దించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని.. త్వరలోనే రాష్టానిక్రి మంచి రోజులు వస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ - జనసేన గెలుపును ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు.రాజమండ్రిలో సోమవారం నిర్వహించిన 'రా.. కదలిరా' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైసీపీ నేతలు నడిరోడ్డుపైనే మహిళలను వేధిస్తున్నారని.. వారి జోలికి వస్తే వైసీపీకి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజల కోసం వైసీపీ నేతల మాటలు భరిస్తున్నా మని.. అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోందని.. ఆ ఉన్మాది పాలనలో అందరం బాధితులమేనని చెప్పారు. సీఎం జగన్ అన్ని వర్గాలను మోసం చేశారని మండిపడ్డారు. 'ఉద్యోగం అడిగితే గంజాయి ఇస్తున్నారు. ఆకు కూరలు దొరకడం లేదు కానీ రాష్ట్రమంతా గంజాయి దొరుకుతుంది. దానికి బానిసల్ని చేసి యువత భవిష్యత్ ను నాశనం చేస్తున్నారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ చెప్పేవన్నీ నీతులని.. చేసేవన్నీ సైకో పనులని చంద్రబాబు దుయ్యబట్టారు. దళితులెవరైనా ప్రశ్నిస్తే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లలో 6 వేల దాడులు చేశారని.. 188 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. 'మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చోణ్ని చేసి చంపారు. కోడికత్తి శ్రీని ఐదేళ్ల నుంచి జైలులో ఉన్నారు. సామాజిక న్యాయమంటే ఇదేనా.?' అని ప్రశ్నించారు. పన్నుల బాదుడుతో జగన్ పేదల రక్తం తాగుతున్నారని.. ప్రభుత్వంలో 9 సార్లు ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసీపీని భూ స్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అటు, రాజమండ్రి కాతేరు 'రా.. కదలిరా' సభలో చంద్రబాబుకు ప్రమాదం తప్పింది. ఆయన వేదికపై నుంచి కింద పడబోగా వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను పట్టుకున్నారు. రాజానగరం టికెట్ ను జనసేనకు కేటాయించడంపై బొడ్డు వెంకటరమణ వర్గీయులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. స్టేజ్ పై నుంచి చంద్రబాబు దిగుతుండగా.. కార్యకర్తలు దూకుడుగా దిగడంతో ఆయన తూలి కింద పడబోయారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను పట్టుకున్నారు. కార్యకర్తల తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంయమనం పాటించాలని సూచించారు. రాజానగరం అసెంబ్లీ స్థానంలో టీడీపీయే పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రకటన చేయాలని పట్టుబట్టారు. అయితే, ఈ విషయమై కార్యకర్తలకు చంద్రబాబు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వీరికి పార్టీ సీనియర్లు కూడా సర్దిచెప్పేందుకు యత్నించారు. వెంకటరమణ వర్గీయులు స్టేజీపై ఒక్కసారిగా తోసుకువచ్చారు. ఈ క్రమంలోనే టీడీపీ కార్యకర్తలు ఒక్కసారిగా దూకుడుగా దిగడంతో చంద్రబాబు పట్టు తప్పి కింద పడబోయారు.



# ముఖ్యమంత్రి అయ్యాక మారిన జగన్



- వైకాపా కోసం పనిచేస్తే తనపైనే దాడులా
- రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాడుతా
- బిజెపికి అండగా ఉన్నా ప్రాజెక్టులు ఎందుకు రాలేదు
- వైఎస్ మార్క్ అభివృద్ధికి దూరంగా జగన్ పాలన
- సాక్షిలో నాకూ సమాన వాటా ఉంది
- కడప కార్యకర్తల సమావేశంలో షర్మిల ఘాటు విమర్శలు

2

# వైద్య కళాశాలలు ఉన్నచోట పారా మెడికల్ కోర్సులు



- బీబీ నగర్ ఎయిమ్స్‌పై నివేదిక సిద్ధం చేయండి
- కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు పరిశీలన
- ప్రజల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

2

# రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- తెలుగు రాష్ట్రాల్లో ఆరు స్థానాలకు ఎంపిక
- ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్
- ఫిబ్రవరి 27న పోలింగ్.. అదే రోజున ఓట్ల లెక్కింపు

2

# మధుర శ్రీకృష్ణజన్మభూమి సమస్య

## అలహాబాద్ హైకోర్టు ఉత్వర్వులపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ,జనవరి29(శ్రీచక్ర) :

ఉత్తరప్రదేశ్‌లోని మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి -షాహీ ఈద్గా మసీదు వివాదానికి సంబంధించి షాహీ ఈద్గా మసీదుకు కమిషన్‌ను నియమిస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టేను పొడిగించింది. తదుపరి విచారణ వరకు ఈ స్టే కొనసాగుతుందని సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి-షాహీ ఈద్గా మసీదు వివాదానికి సంబంధించిన అంశంపై విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. ఈ కేసులోని వాది ప్రతివాదుల అభ్యర్థనలను వ్రాతపూర్వక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి జన్మభూమి వివాదానికి సంబంధించి అలహాబాద్? హైకోర్టు నియమించిన కమిషన్? విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లహాబాద్ హైకోర్టు మసీదు ప్రాంగణంలో సర్వేను పర్యవేక్షించేందుకు అడ్వకేట్ కమిషనర్‌ను నియమించేందుకు అంగీకరించింది. ఈ ఆలయం ఒకప్పుడు హిందూ దేవాలయంగా ఉండేదని సూచించే గుర్తులు ఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు.

# వైద్య కళాశాలలు ఉన్నచోట పారా మెడికల్ కోర్సులు

- బీబీ నగర్ ఎయిమ్స్‌పై నివేదిక సిద్ధం చేయండి
- కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు పరిశీలన
- ప్రజల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్, జనవరి29(శ్రీచక్ర) :**

తెలంగాణలో వైద్య కళాశాల ఉన్న ప్రతీచోట నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు ఉండాలని.. ఇందు కోసం కామన్ పాలసీని తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సోమవారం ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతికుమారి, ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, ఆరోగ్య శాఖకు సంబంధించిన ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. దీని ద్వారా ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపైనా భారం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఎయిమ్స్‌ను సందర్శించి నివేదిక సమర్పించాలని సూచించారు. వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తానని అన్నారు. కొడంగల్ లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటును పరిశీలించాలని నిర్దేశించారు. ఈ సందర్భంగా ఉస్మానియా విస్తరణలో సమస్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఆస్పత్రి హెరిటేజ్ భవనంపై మంగళవారం హైకోర్టులో విచారణ ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా.. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు నడుచుకుందామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని.. డిజిటల్ హెల్త్ ప్రొ÷ల్ కార్డును ఒక యూనిక్ నెంబరుతో అనుసంధానించాలని సూచించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు. ఈ హెల్త్ ప్రొ÷ల్ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. అలాగే, ఆరోగ్యశ్రీకి తెల్లరేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు నిర్దేశిరచారు. వరంగల్, ఎల్బీ నగర్, సనత్ నగర్, అల్వాల్ లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆసుపత్రులకు అనుసంధానంగా ఉండేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం కేవలం హైదరాబాద్ పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఏరియాల వారీగా ఎక్కడికక్కడ వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. సంబంధిత మెడికల్ కాలేజీల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ బాధ్యతను పెద్ద ఫార్మా కంపెనీలకు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ఏదో ఒక ఆసుపత్రిలో దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరుపైనా అధికారులతో చర్చించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ ఆస్పత్రులకు పెండింగ్ లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్య శ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. అటు, ప్రైవేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులను ప్రతీ మూడు నెలలకోసారి విడుదల చేసేలా ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్దేశిరచారు. అలాగే, జూనియర్ డాక్టర్స్, ఆశా వర్కర్స్, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెలా క్రమం తప్పకుండా అందించేలా చూడాలన్నారు. 108, 102 సేవల పనితీరుపైనా ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలందేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

## నితీశ్ ఎన్డీఏలో చేరడం సరికాదు

**న్యూఢిల్లీ, జనవరి29(శ్రీచక్ర) :**

బీహార్‌లో మహాకూటమి విచ్ఛిన్నంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. నితీష్ కుమార్ ఎన్డీయేలో చేరి ఉండాల్సిందని కాదని కేజ్రీవాల్ అన్నారు. ఈ క్రమంలో నితీష్ బీజేపీలో చేరి తప్పు చేశారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నితీశ్ బీజేపీలో చేరితే ఎన్డీయేకు నష్టం వాటిల్లుతుందని..అదే క్రమంలో భారత కూటమి లాభపడుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చండీగఢ్ మేయర్ ఎన్నికలు రేపు జరగనున్నాయని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అక్కడి నుంచి భారత కూటమి తొలి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ కలిసి మేయర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. మరోవైపు ఢిల్లీ పవర్ మేనేజ్‌మెంట్ మొత్తం దేశంలోనే అత్యుత్తమంగా ఉందని కేజ్రీవాల్ అన్నారు. ఇప్పుడు సౌరశక్తిని మరింత మెరుగ్గా వినియోగించుకునేందుకు ఢిల్లీ సిద్ధమైందన్నారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ సోలార్ పాలసీ 2024ని ప్రకటించారు. దీని పెద్ద స్పెషాలిటీ ఏంటంటే.. దీన్ని వినియోగించే గృహ వినియోగదారుల కరెంటు బిల్లు జీరోగా మారి నెలకు రూ.700 నుంచి 900 వరకు సంపాదిస్తారు. దీంతోపాటు వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారుల విద్యుత్ బిల్లులు సగానికి తగ్గనున్నాయి. అయితే 2024 సంవత్సరపు పాలసీ ప్రకారం తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్‌ను అమర్చుకునే వారందరికీ విద్యుత్ బిల్లు ఉచితంగా చేయబడుతుంది. ఎంత కరెంటు వాడినా ఫర్వాలేదు. దేశంలోనే ఢిల్లీలో ద్రవ్యోల్బణం అత్యల్పంగా ఉంది. ఈ విధానంతో ద్రవ్యోల్బణం రేటు మరింత తగ్గుతుంది. ఇన్వెస్ట్ చేసిన వారికి నాలుగేళ్లలో మొత్తం డబ్బు రికవరీ అవుతుందని ప్రకటించారు

# ముఖ్యమంత్రి అయ్యాక మారిన జగన్

- వైకాపా కోసం పనిచేస్తే తనపైనే దాడులా
- రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాడుతా
- బిజెపికి అండగా ఉన్నా ప్రాజెక్టులు ఎందుకు రాలేదు
- వైఎస్ మార్క్ అభివృద్ధికి దూరంగా జగన్ పాలన
- సాక్షిలో నాకూ సమాన వాటా ఉంది
- కడప కార్యకర్తల సమావేశంలో షర్మిల ఘాటు విమర్శలు

**కడప,జనవరి29(శ్రీచక్ర) :**

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పూర్తిగా మారిపోయారని ఏపీసీసీ అధ్యక్షురాలు, ఆయన సోదరి వైఎస్ షర్మిల ఆరోపించారు. వైకాపా కోసం నిస్వార్థంగా పని చేస్తే.. ఇప్పుడు తనపైనే వ్యక్తిగత దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడపలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. తనకు ఎప్పుడూ పదవీ కాంక్ష లేదని, ఎన్ని అవరోధాలు కల్పించినా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాటం సాగిస్తానని స్పష్టం చేశారు. 'వైఎస్‌ఆర్ ముఖ్యమంత్రిగా తన మార్క్ రాజకీయం, సంక్షేమ పాలన అందించారు. అదిప్పుడు జగనన్న పాలనలో ఎక్కడ ఉంది. వైకాపాని అధికారంలోకి తీసుకొచ్చేందుకు 3,200 కి.మీ పాదయాత్ర చేశా. అలాంటిది ఇప్పుడు నాపైన మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. రోజుకొకరితో నాపై వ్యక్తిగతంగా దూషణలు చేయిస్తున్నారు. ప్రణబ్ ముఖర్జీతో నా భర్త అనిల్ కలిసి రాజకీయం చేశారని మాట్లాడుతున్నారు. జగన్‌ను జైల్లో పెట్టి నేను ముఖ్యమంత్రి కావాలని బ్రదర్ అనిల్ కోరినట్లు విష ప్రచారం చేస్తున్నారు. అదంతా అబద్ధం' 'సోనియా గాంధీ దగ్గరికి అనిల్.. భారతి రెడ్డితో కలిసే వెళ్లేవారు. వైకాపా నేతలకు దమ్ముంటే ప్రణబ్ ముఖర్జీ కుమారుడిని అడిగి తెలుసుకోండి. జగన్ పత్రికలో నా పైన వ్యక్తిగతంగా వార్తలు రాయిస్తున్నారు. ఆ పత్రికలో జగన్‌కు ఎంత భాగస్వామ్యం ఉందో నాకూ అంతే ఉంది. ఆ విషయం మరిచి ఆ పత్రిక ఇష్టానుసారం వార్తలు రాస్తోంది. వైకాపా నాయకులు ఏం రాసినా, ఏం చేసినా భయపడే ప్రసక్తే లేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. రోజుకో బాంబు పేలుస్తూ వైసీపీకి సమస్యగా మారిన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల మరో బాణం వదిలారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన జగన్ మీడియా అయిన సాక్షిలో తనకూ భాగం ఉందంటూ ప్రకటించారు. తనపై రోజుకో జోకర్‌ను తీసుకొచ్చి విమర్శలు చేయిస్తున్నారని మండిపడ్డారు. తనపై ఎన్ని నిందలు వేసినా తాను మాత్రం వైఎస్ షర్మిలా రెడ్డినే అన్నారు. తెలంగాణలో తనతో కలిసి పని చేసిన వాళ్లకు సాక్షి సంస్థ ఫోన్లు చేస్తుందని... తనపై వ్యతిరేకంగా మాట్లాడాలని అడుగుతున్నారన్నారు షర్మిల. అదే సాక్షి సంస్థలో తనకూ భాగం ఉందన్నారు. వైఎస్సారే తనకు సగం భాగం ఇచ్చారని చెప్పారు. సగం భాగం ఉన్నా నాపై నా సంస్థ బురద చల్లుతుందని ఆవేదన చెందారు. తాను ప్రజల సమస్యల మాట్లాడుతున్నానని.. హామీల వైఫల్యాల మీద మాట్లాడుతున్నానని చెప్పారు. విలువలు ,విశ్వసనీయత లేకుండా దిగజారుతున్నారని అన్నారు. తండ్రి వైఎస్ రక్తమే తనలో ఉందన్నారు షర్మిల. పులి కడుపున పులే పుడతుందని చెప్పుకొచ్చారు. ఏపీ తన పుట్టినిల్లు అన్న షర్మిల... అందుకే ఇక్కడ రాజకీయాలు చేయడానికి వచ్చానంటూ చెప్పుకొచ్చారు. ఏం పీక్కుంటారో పీక్కోండని... ఎన్ని నిందలు వేస్తారో వేసుకోండని సవాల్ చేశారు. ఎదుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి ఈ కడప బిడ్డ. పులివెందుల పులి అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన షర్మిల తర్వాత వైసీపీ టా÷-గ్గ÷ట్‌గా డోసు పెంచారు. తెల్లని పంచే కట్టు మొహం నిండా చిరునవ్వుతో నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. వైఎస్సార్ పథకాలతో ముఖ్యమంత్రి అంటే ఇలా పని చేయాలని నిరూపించారన్నారు. వైఎస్సార్ పథకాలు పొందని గడపే లేదని అభిప్రాయపడ్డారు షర్మిల. పార్టీలకు అతీతంగా అందరూ ఆయన పథకాలు పొందారన్నారు. అలాంటి మార్క్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైఎస్ ఆర్ ఉండేవారని అన్నారు వైఎస్ షర్మిలా రెడ్డి. ఆయన పథకాలే ఒక మార్క్ అని చెప్పుకచ్చారు షర్మిల. రైతులకు రుణమాఫీ వైఎస్సార్ మార్క్, 50 లక్షల మంది బిడ్డలకు ఫీజు రీయింబర్స్మెంట్ వైఎస్సార్ మార్క్, 46 లక్షల పేదలకు పక్కా ఇళ్లు కట్టడం వైఎస్సార్ మార్క్ అంటూ పథకాలు పేర్లను వివరించారు. మాట తప్పడం మడమ తిప్పడం వైఎస్సార్ కి చేతకాదని అన్నారు షర్మిల. తనకు మేలు చేస్తే..జీవితాంతం గుర్తు పెట్టుకోవడం వైఎస్సార్ మార్క్ అన్నారు. తన అనుకున్న వాళ్లకు ప్రాణం సైతం ఇవ్వడం వైఎస్సార్ మార్క్. నమ్మిన వాళ్ళను మనసులో ఎప్పటికీ ఉంచుకోవడం వైఎస్సార్ మార్క్. ప్రజలకు అందుబాటులో ఉండటం వైఎస్సార్ మార్క్. పథకాలు అందుతున్నాయో లేదో చూడటం వైఎస్సార్ మార్క్ అంటూ వివరించారు. వైఎస్ బతికే ఉంటే కడప స్టీల్ వచ్చేదన్నారు. అదే పూర్తై ఉంటే కచ్చితంగా 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి అన్నారు. లక్ష మందికి పరోక్షంగా ఉపాధి దొరికేది అని అభిప్రాయపడ్డారు. నేటి పాలకుల కారణంగా కడప స్టీల్ ఒక కల గానే మిగిలిపోయిందని విమర్శించారు షర్మిల. కాంగ్రెస్ పార్టీ కడప స్టీల్ ప్రాజెక్ట్ ను విభజన హామీల్లో పెట్టిందని గుర్తు చేశారు. చంద్రబాబు 18 వేల కోట్లతో మళ్ళీ శంకుస్థాపన చేశారని... 5 ఏళ్లలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఆ టైంలో జగన్ దీక్షలు కూడా చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి అయ్యాక రెండు సార్లు శంకుస్థాపన చేశారని వివరించారు. కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ హయాంలో కడప నుంచి బెంగళూర్ వరకు రైల్వే లైన్ అనుమతి తెచ్చారని వివరించారు. కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్ట్‌కు నిధులు కూడా తెచ్చారన్నారు. 25 కిలోమీటర్ల వరకు నిర్మాణం జరిగిందని... ఎస్సార్ మరణం తర్వాత ఈ ప్రాజెక్ట్ పట్టించుకునే వాళ్లే లేరన్నారు. జగన్ హయాంలో ఆ రైల్వే లైన్ అవసరం లేదని లేఖ రాశారని ఆరోపించారు. ఒక చిన్న లైన్ చాలని సర్దుకున్నారని విమర్శించారు. మట్టి బిందెను తీసుకొని బంగారు బిందె ఇచ్చినట్లు ఉందని ఎద్దేవా చేశారు. మోడీతో దోస్తీ చేసే మీరు ఎందుకు ఈ ప్రాజెక్టులను తేలేక పోయారని ప్రశ్నించారు షర్మిల. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకు పోతే ఇంత వరకు మరమ్మత్తులు లేవన్నారు. రోడ్డున పడ్డ కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపించారు. వైఎస్సార్ తన జీవితంలో బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించారని... అలాంటి వ్యక్తి ఆశయాలను జగన్ నిలబెడుతున్నరా ? అని ప్రశ్నించారు. వైఎస్సార్ మైనారిటీలను ప్రేమించే వారు... ఇప్పుడు జగన్ మైనారిటీలపై బీజేపీ దాడులు చేస్తుంటే స్పందించడం లేదని విమర్శించారు షర్మిల. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించలేనీ మీరు వైఎస్సార్ వారసులు ఎలా అవుతారని నిలదీశారు. బీజేపీని అడిగే శక్తి లేదు. నిలదీసే దమ్ము కూడా లేదని తూర్పారబట్టారు. పోలవరం అడిగే సత్తా లేదు...హోదా కోసం కొట్లాడే పరిస్థితి లేదన్నారు. దేశంలో బీజేపీ వేరే అర్థం ఉంటే ఇక్కడ మాత్రం బాబు, జగన్, పవన్ అని విమర్శలు చేశారు. ఈ ఎన్నికల్లో మన జాతకాలు మారాలని పిలుపునిచ్చారు. కడప నా పుట్టిన ఇల్లని చెప్పుకొచ్చిన షర్మిల. జగన్ ఎలా పుట్టారో తను కూడా అలానే పుట్టానన్నారు. జమ్మల మడుగు ఆసుపత్రిలో పుట్టినట్టు చెప్పుకొచ్చారు. జగన్‌కు నేను వ్యతిరేకి కాదన్నారు షర్మిల. ఇద్దరిదీ ఒకటే రక్తం అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మారిపోయారని ఆరోపించారు. ఇప్పుడున్న జగన్‌ను ఎప్పుడు చూడలేదన్నారు. ఆయనకు క్యాడర్‌కి, పార్టీకి తాను చేసిన సేవలు గుర్తు లేవన్నారు. తనపైనే స్టోరీలు అల్లుతున్నారని ఆవేదన చెందారు. రోజుకో జోకర్‌ను తీసుకొచ్చి బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు. కొత్తగా వచ్చిన జోకర్ ప్రణబ్ ముఖర్జీ పేరు ప్రస్తావించారని తన భర్త వెళ్లి అనిల్‌ను కలిసినట్టు విమర్శలు చేస్తున్నారని అన్నారు షర్మిల. జగన్‌ను బయటకు రానివ్వద్దు లాబియింగ్ చేశామని కొత్త పుకార్లు సృష్టిస్తున్నరన్నారు. సాక్ష్యం చెప్పడానికి ప్రణబ్ లేరనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వీళ్ల కుట్రలకు అంతే లేదన్నారు. తనకు పదవి ఆకాంక్ష ఉంటే నాన్నను అడిగి తీసుకోనా అని ప్రశ్నించారు. వైసీపీలోనైనా పదవి తీసుకోనా అని చెప్పుకొచ్చారు. అప్పుడు అనిల్, భారతి రెడ్డితో కలిసి సోనియా వద్దకు వెళ్ళారు... మరి ఆమెకు తెలియకుండా ఎలా అడిగారని ప్రశ్నించారు.



# రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- తెలుగు రాష్ట్రాల్లో ఆరు స్థానాలకు ఎంపిక
- ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్
- ఫిబ్రవరి 27న పోలింగ్..అదే రోజున ఓట్ల లెక్కింపు

**న్యూఢిల్లీ,జనవరి29(శ్రీచక్ర) :**

రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది సభ్యుల ఎంపికకు ఈసీ షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుండగా.. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. అదే రోజున ఓట్ల లెక్కింపు ఉంటుంది. నామినేషన్ దాఖలుకు ఫిబ్రవరి 15 చివరి తేదీ, ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 20. తెలంగాణలో మూడు, ఏపీలో మూడు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. రాజ్యసభ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం నాడు షెడ్యూల్ విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఆరు స్థానాలకు ఎన్నిక జరగనుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ నెలలో ముగియనుంది. రాజ్యసభ సభ్యుల నియామకం కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 8వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. రాజ్యసభ సభ్యుల ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరుగుతుంది. ఏప్రిల్ నెలఖారుకు 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ముగియనుంది. తెలుగురాష్ట్రాల్లో్ర మొత్తం 6 స్థానాలు ఖాళీ అవుతుండగా .... తెలంగాణాలో 3 స్థానాలకు.. ఆంధప్రదేశ్? లో 3 స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగనున్నాయి. అత్యధికంగా... ఉత్తరప్రదేశ్ లో 10 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ నుంచి రిటైర్ అవుతున్న రాజ్యసభ ఎంపీల్లో వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్ కుమార్ ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి రిటైర్ అవుతున్న ఎంపీల్లో సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర కుమార్,. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు ఉన్నారు. యూపీలో అత్యధికంగా 10 మంది సభ్యులను ఎన్నుకోనున్నారు. ఆ తరవాత బిహార్, మహారాష్ట్రలో ఆరుగురు చొప్పున సభ్యుల ఎన్నిక జరగనుంది. ఇక పశ్చిమబెంగాల్‌లో ఐదుగురు, మధ్యప్రదేశ్‌లో ఐదుగురు, కర్ణాటకలో నలుగురు సభ్యులను ఈ ఎన్నికల ద్వారా ఎన్నుకోనున్నారు. ఆంధప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, రాజస్థాన్‌లో మూడు సీట్లున్నాయి. ఛత్తీస్‌గఢ్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఒక్కో సీట్‌కి ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 16వ తేదీన నామినేషన్లు పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 20 చివరి తేదీగా ఎన్నికల సంఘం వెల్లడించింది. ఫిబ్రవరి 27న సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ పక్రియ మొదలవుతుంది. రాజ్యసభ సభ్యుల్ని ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. బ్యాలెట్ పేపర్ విధానంలో ఈ ఎన్నిక జరుగుతుంది. బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల వివరాలుంటాయి. ఆ పేర్లలో తనకు నచ్చిన పేరుని మార్క్ చేసి బాక్స్‌లో వేస్తారు ఎమ్మెల్యేలు. తొలిరౌండ్‌లో అవసరమైన మెజార్టీ సాధించిన వ్యక్తి గెలిచినట్టుగా ప్రకటిస్తారు. అందరికన్నా తక్కువ ఓట్లు వచ్చిన వాళ్లను తొలగిస్తారు. ఆ ఓట్లను ఎమ్మెల్యేల నిర్ణయం ప్రకారం మిగతా అభ్యర్థులకు బదిలీ చేస్తారు. అన్ని వేకెన్సీలు భర్తీ అయ్యేంత వరకూ ఈ పక్రియ కొనసాగుతుంది.

# సామాన్యులకు పద్మశ్రీ అవార్డులు

- మోడీ రాకతో గుర్తింపు పెరిగింది
- గడ్డం సమ్మయ్య సన్మాన కార్యక్రమంలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి29(శ్రీచక్ర) :**

పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక పీపుల్స్ పద్మా అవార్డులు ఇస్తున్నారని తెలిపారు. గతంలో పెద్ద పెద్ద పొజిషన్‌లో ఉన్నవారికే పద్మశ్రీ అవార్డులు వచ్చేవని అన్నారు. మొగిలయ్యాకు, మల్లేశం, సమ్మయ్య లాంటి వారికి పద్మా అవార్డులు వచ్చాయని తెలిపారు. యక్షగానం చేస్తున్న సమ్మయ్యకు ప్రధాని నరేంద్రమోదీ గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇచ్చారని కిషన్ రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ తీసుకొచ్చిన నూతన విప్లవం ఇదని చెప్పారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ.. సినిమాలను తట్టుకొని కళను బతికిస్తున్నామని తెలిపారు. పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా 5 రోజుల పాటు రామాయణ నాటకం వేసినట్లు తెలిపారు. అయోధ్య నుంచి రాగానే తనకు ఈ అవార్డు వచ్చినట్లు ప్రకటన రావడం చాలా ఆనందంగా ఉందని గడ్డం సమ్మయ్య పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లంకల దీపాక్ రెడ్డికి గడ్డం సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# "స్పర్శ" కుష్టు వ్యాధిపై 30న అవగాహన పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించండి

● జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



కర్నూలు, జనవరి 29(శ్రీచక్ర) :

జిల్లాలో జరిగే "స్పర్శ" కుష్టు వ్యాధిపై అవగాహన పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులనుఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్పందన కార్యక్రమం అనంతరం స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 30న గాంధీ మహాత్ముని వర్ధంతి సందర్భంగా "కుష్టు వ్యాధి వ్యతి రేక దినం"జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని "స్పర్శ" బికుష్టు వ్యాధి పై 30 తేదీ నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించే అవగాహన పక్షోత్సవలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. స్కూల్స్, కాలేజ్ లు, డ్వాక్రా, పొదుపు సంఘాల సభ్యులకు, విద్యార్థుల కు కుష్టు వ్యాధి పై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కుష్టువ్యాధి అనేది మైకోబ్యాక్టీరియా లెప్రి అనే సూక్ష్మ క్రిమి వలన వస్తుందన్నారు. ఈ వ్యాధిని త్వరగా గుర్తించి నిర్మూలిస్తే ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తించకుండా అరికట్ట వచ్చునని అన్నారు. జిల్లాలో ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవలసిన అవసరం ఉందన్నారు. చర్మం పై స్పర్శ లేని మచ్చలు,నరాలు వాపు, జో ములు, కాళ్ళ కు చెప్పులు జారి పోవడం మొదలగు ల క్షణా లు వున్న ఎడల సమీప ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ను సంప్రదించాలన్నారు . కుష్టు వ్యాధి కి ఎం టీ డీ మందులు పూర్తిగా ఉచితంగా పొందవచ్చును అని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య,డిఆర్ఓ కె.మధుసూదనరావు, డీ ఎం హెచ్ ఓ రామ గిడ్డయ్య, జిల్లా కుష్ఠు,ఎయిడ్స్ మరియు టిబి నివారణ అధికారి డాక్టర్.భాస్కర్, డీఎన్ఎంఓ డాక్టర్ మల్లికార్జున, హెచ్ ఈ ఓ శివశంకర రావు, డిపిఎమ్ఓ హక్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించండి

● జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, జనవరి 29(శ్రీచక్ర) :

స్పందన అర్జీలను త్వరిత గతిన నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విన తులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్జీదారుడికి తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జీదారుడికి అందేలా చూడాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. అదే విధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సంబంధించి పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్‌కు సంబంధించి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఉద్యోగుల వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల డిడిఓలు వారికి కేటాయిం చిన స్లాట్ సమయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ కు వచ్చి సంబంధిత శాఖ ఉద్యోగుల వివరాలను నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ మేరకు ఖజానా శాఖ డిడి, జిల్లా ఉపాధి కల్పనాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, నాగప్రసన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవా సలహాలు సద్వినియోగం చేసుకోవాలి

● న్యాయసేవాదికారసంస్థ కార్యదర్శి సి హెచ్ వెంకటనాగశ్రీనివాస్ రావు



కర్నూలు, జనవరి 29(శ్రీచక్ర) :

జిల్లా జైలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి హెచ్. వెంకట నాగశ్రీనివాస రావు పంచలింగాల గ్రామం నందు గల జిల్లా జైలును సోమవారం సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి ఖైదీల వివరాలను సంబందిత జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందించే భోజన సదుపాయాలను స్వయంగా పరిశీలించి, పర్యవేక్షణ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడటానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. ఉన్నత న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ వ్యవస్థ ద్వారా అందిస్తున్న మెరుగైన ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా న్యాయ సేవధికారసంస్థ కార్యదర్శి శ్రీనివాస రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణ అధికారులు, పారా లీగల్ వాలంటరీ పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు



పెద్దకడబూరు, జనవరి 29 (శ్రీచక్ర) :

పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి కర్నూలుకు వస్తున్న నేపథ్యంలో సోమవారం పెద్దకడబూరు గ్రామం నుండి ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభావం చూపుతుందని, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీల నుండి బడా నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, ఐఎన్ టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు బొగ్గుల జోసఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, తిక్కన్న, గిడ్డయ్య, ఫిలిప్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలు కేక్‌కట్ చేసి సంబరాలు

పెద్దకడబూరు, జనవరి 29 (శ్రీచక్ర) :

అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో సోమవారం పెద్దకడబూరులోని అంగన్వాడీలు సీఐటీయు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకురాలు జయమ్మ, చిట్టెమ్మ మాట్లాడుతూ తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేరుస్తామని హామీ ఇవ్వడంతో నిరవధిక సమ్మెను విరమించి విధుల్లో చేరమన్నారు. ప్రభుత్వం నుంచి తమ వేతనాల పెంపుపై స్పష్టమైన హామీ వచ్చిందన్నారు. తమ ఆందోళనకు వెన్నంటి ఉన్న సీఐటీయు నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

● స్పందన ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులకు ఆదేశం

● జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



కర్నూలు, జనవరి 29(శ్రీచక్ర):

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 66 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని రాజమండ్రి ఇరిగేషన్ డిపార్ట్ మెంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని కన్సల్టెన్సీ పేరుతో కొంతమంది వ్యక్తులు మోసం చేశారని కర్నూలుకు చెందిన విష్ణు ఫిర్యాదు చేశారు. ఆస్తి కోసం నా కుమారుడు చంపుతానని బెదిరిస్తున్నాడని రక్షణ కల్పించాలని హొళగుంద మండలం, హెబ్బటం గ్రామానికి చెందిన ఈశ్వరప్ప ఫిర్యాదు చేశారు. మా భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి సర్వేయర్ ను కొలతలు చేయనీయకుండా శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణలు అడ్డుపడుతున్నారని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన వెంకటస్వామి ఫిర్యాదు చేశారు. పొలం కౌలుకు తీసుకున్న వ్యక్తి నకిలీఅగ్రిమెంట్ సృష్టించి మోసం చేస్తున్నాడు. మా పొలం కు కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్న కూడా 6 ఏకరాల జొన్న పంటను దున్ని నాశనం చేసిన నగరూరు గ్రామానికి చెందిన రంగన్న, ప్రభాకర్ ల పై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలం, నగరూరు గ్రామానికి చెందిన ఊసేనప్ప ఫిర్యాదు చేశారు. ట్రేడ్Xకంపెనీ పేరుతో సైబర్ నేరగాళ్ళు నా వాట్సప్‌కు ఒక లింకును పంపి నా ఫోన్‌లో ఉన్న డేటా సేకరించి నా ఖాతా నుండి రూ. 1 లక్ష 60 వేలు తీసుకొని నన్ను మోసగించారని , అయితే ఆ మొత్తం ను సైబర్ నేరగాళ్ళకు వెళ్ళకుండా ఫ్రీజ్ చేసిన మొత్తాన్ని సైబర్ ల్యాబ్ పోలీసులచే రికవరీ చేసి ఇప్పించగలరని ఎమ్మిగనూరు కు చెందిన రిజ్వాన్ భాషా ఫిర్యాదు చేశారు. కడప జిల్లా కు చెందిన మంజునాథ రెడ్డి సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని నకిలీ ఉద్యోగాలు ఇప్పించి మోసం చేశాడని నాగాలాపురం గ్రామానికి చెందిన ఉపేంద్ర, కర్నూలు కు చెందిన విష్ణు చరణ్ లు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

## వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

● ఏఐఎస్ఎఫ్ డిమాండ్



పెద్దకడబూరు, జనవరి 29 (శ్రీచక్ర) :

పెద్దకడబూరులోని బీసీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు ఈరేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు ఈరేష్ బీసీ హాస్టల్ ను సందర్శించి, అక్కడున్న విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించకుండా వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాగునీటి కొళాయిలకు ట్యాపులు లేకపోవడంతో తాగునీరు వృధాగా పారుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గదులలో ఫ్యాన్లు లేకపోవడంతో దోమల బెడద ఎక్కువై, విద్యార్థులు విష జ్వరాలు గురయ్యే అవకాశం ఉందన్నారు. గదుల పైకప్పులు ప్రమాదకరంగా మారి పడిపోయినా పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. హాస్టల్లో మెనూ కూడా పాటించడం లేదని ఆరోపించారు. వార్డెన్ విధులకు సరిగా హాజరు కావడం లేదన్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్లో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించి, వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హాస్టల్ కమిటీ విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాస్కర్ రెడ్డి, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీఎల్ రవీంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ డిఎన్ఎ..!

● పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

ప్రొద్దుటూరు, జనవరి 29 (శ్రీచక్ర) :



మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి కాంగ్రెస్ పార్టీ డిఎన్ఎ అని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్ జిల్లా ఖాజీపేట లోని డీఎల్ రవీంద్రారెడ్డి నివాసంలో ఆమె భేటీ అయి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఉంటే ప్రస్తుతం రాష్ట్రం ఇంత దయనీయ పరిస్థితిలో ఉండేది కాదన్నారు. డిఎల్ రవీందర్ రెడ్డిది కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏ అని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయనను షర్మిల కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అనేక పథకాలు ఆంధ్ర రాష్ట్రానికి వస్తాయన్నారు. ప్రస్తుత అధికార పార్టీ బిజెపికి బానిసయిందని ఆమె విమర్శించారు.పోలవరం, ప్రత్యేక హెూదా నేటికీ బీజేపీ ఇవ్వలేదని పేర్కొన్నారు.బిజెపి పార్టీ ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపికి మద్దతివ్వడం ఏమిటని ప్రశ్నించారు.యువతకు ఉద్యోగాలు రావాలన్న రైతు రుణమాఫీ జరగాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆమె సూచించారు.నాన్న రాజశేఖర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వ్యక్తి డిఎల్ రవీంద్రారెడ్డి అని ఆమె పేర్కొన్నారు.డిఎల్ రవీంద్రారెడ్డి కాంగ్రెస్ మనిషి అని ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలపరిచే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేశాం అని ఆమె వివరించారు. డిఎల్ రవీంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని ఏ విధంగా ఇంటికి పంపామో, ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికీ సంపూర్ణంగా కృషి చేయాలని డీఎల్ రవీంద్రారెడ్డిని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి. ద్రోనం రాజు పల్లంరాజు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి. తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు మాటలు నమ్మి మోసపోవద్దు


టీడీపీ ఇన్‌చార్జీ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 29 (శ్రీచక్ర) :




ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు మాటలు నమ్మి ప్రొద్దుటూరు వ్యాపారస్తులు ఎవరు మోసపోవద్దని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఎంపీ అవినాష్ రెడ్డి ప్రొద్దుటూరుకు వచ్చిన నేపథ్యంలో ఇక్కడి వస్త్ర వ్యాపారులతో సమావేశం కాగా ఎమ్మెల్యే రాచమల్లు వ్యాపారస్తులకు తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో అంతర్గత కొమ్ములాటల కారణంగానే అసమ్మతి నేతలను బుజ్జగించేందుకు ఎంపీ అవినాష్ ప్రొద్దుటూరు కు వచ్చారంటూ ఆయన అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం కావటం వలన బట్టల వ్యాపారస్తులు తమ వ్యాపారాలు తగ్గాయంటూ ఎమ్మెల్యే రాచమల్లుకు వివరించటం, ఈ విషయమై ఎమ్మెల్యే రాచమల్లు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వ్యాపారస్తులను తప్పు ద్రవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సీఎంఆర్ షాపింగ్ మాల్ కు మున్సిపాలిటీలో ట్రేడ్ లైసెన్స్ ఎవరిచ్చారో చెప్పాలంటూ, మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే రాచమల్లు ప్రమేయం లేకుండానే మున్సిపాలిటీలో ట్రేడ్ లైసెన్స్ ఇచ్చారా అంటూ ప్రశ్నించారు.మరో ప్రక్క సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలో అతిథులుగా ఎమ్మెల్యే రాచమల్లు ఎంపీ అవినాష్ రెడ్డి పేర్లను ముద్రించారని ఆయన గుర్తు చేస్తూ, రానున్న టిడిపి ప్రభుత్వ హయాంలో వ్యాపారస్తులు అన్ని విధాలుగా లాభపడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆకృతిలో అగ్నిప్రమాదం భారీగా ఆస్తి నష్టం



ప్రొద్దుటూరు, జనవరి 29 (శ్రీచక్ర) :

కొర్రపాడు రోడ్డులోని ఆకృతి రెడీమేడ్ షో రూమ్ నందు అగ్నిప్రమాదం, భారీగా ఎగసిపడిన మంటలు. గడచిన నాలుగైదు రోజుల నుండి రానున్న వేసవికాలం నేపథ్యంలో ఏసీలు సర్వీసింగ్ చేయించుకుంటూ ఉన్న యాజమాన్యం. మంటలు ఆర్పటానికి శతవిధాల ప్రయత్నిస్తున్న అగ్నిమాపక శాఖ. ఒకటవ అంతస్తులో జరిగిన అగ్ని ప్రమాదం దట్టంగా వ్యాపించిన పొగలు. అదుపులోకి రాక ఎగసిపడిన మంటలు, మేఘాలను తలపించేలా నల్లటి పొగ వ్యాపించటంతో అద్దాలను పగలగొట్టే ప్రయత్నం చేసిన అగ్నిమాపక శాఖ. మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక శాఖ. భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా, ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమా మరేదైనా ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తెలియాల్సి ఉంది. దట్టమైన పొగ కారణంగా సొమ్మసిల్లి స్పృహ కోల్పోయిన ఫైర్ మెన్. హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

## టికెట్ రాదనే అభద్రత భావంలో టీడీపీ ఇన్‌చార్జీ ప్రవీణ్



ప్రొద్దుటూరు, జనవరి 29 (శ్రీచక్ర) :

టికెట్ తనకు రాదని అభద్రత భావనతోనే టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇలాంటి పనులు చేయడం సమాజం కాదని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 2 రోజుల క్రితం కడప జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందకరమన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు, ప్రొద్దుటూరు ప్రజలు విసిగి పోయారని, ఈ క్రమంలో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని, ప్రొద్దుటూరులో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరైనా గెలిచే అవకాశాలు వున్నాయని తెలుస్తోందన్నారు. కొన్ని నియోజకవర్గాలలో తప్ప చాలా వరకు బహు నాయకత్వం వున్న స్థానాల్లో టిడిపి అభ్యర్థులను ఇంకా ప్రకటించ లేదని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియోజకవర్గంలో ఆశావాహులతో సమావేశమై సంప్రదింపులు చేసే ఏకాభిప్రాయంతో టికెట్ ప్రకటిస్తుందని వివరించారు. కానీ ఇటీవల పార్టీలో చేరిన వీర శివారెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు టికెట్ ప్రవీణ్ కే అని, తాను గెలుపుకు కృషి చేస్తానని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. కావున కార్యకర్తలను గందరగోళానికి గురి చేసే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. కేవలం తనకు టికెట్ రాదనే అభద్రతా భావంతో ప్రవీణ్ పోస్టర్లు వేయించారని మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, అమీర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## 11 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి : ఏఐటియుసి

కడప సిటీ, జనవరి 29 (శ్రీచక్ర) :




11 నెలలకు పెండింగ్‌లో ఉన్న రాగి జావా, కోడిగుడ్లు ఉడకబెట్టిన వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కడప కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు రాగిజావా,గ్రుడ్లు ఉడకబెట్టిన వేతనాలు తక్షణం చెల్లించి, ప్రభుత్వ పాఠశాలల్లోని స్లీపర్స్కు కనీస వేతనం 26,000 రూ ఇవ్వాలని అన్నారు. రాగిజావా,గ్రుడ్లు ఉడకబెట్టినందుకు నెలకు 3వేలు ఇస్తామన్న వేతనం ఇవ్వలేదని తక్షణమే చెల్లించాలని, స్వీపర్స్కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి గత నాలుగు సంవత్సరాలు పైబడి 6000/-రూ వేతనంతో ఆయాలుగా (స్వీపర్లుగా) నియమించారని, వీరికి అమ్మఒడి నిధుల నుంచి వేతనాలు చెల్లిస్తున్నారని, వీరు చేసే పని పారిశుధ్య కార్మికుల కన్నా ఎక్కువగా ఉన్నదని, స్కూలు తెరిచినప్పటి నుంచి మూసే వరకు అక్కడే ఉంటున్నారని, పారిశుధ్ధ కార్మికుల వేతనం వర్తింపజేసి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వీపర్స్ పై విద్యా కమిటీల ప్రమేయం ఉండకుండా, రాజకీయ వేధింపులు లేకుండా, ఉద్యోగ భద్రత కల్పించి, సామాజిక భద్రత చట్టంలో భాగంగా యూనిఫాము, పీఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు కింద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న, అందులో పని చేస్తున్నటువంటి స్వీపర్ల సంక్షేమం విస్మరించడం బాధాకరంగా ఉందన్నారు. ప్రతి వందమంది విద్యార్థులకు ఒక స్కూల్ స్వీపర్ ఉండే విధంగాను,ప్రత్యేకంగా కేంద్ర బడ్జెట్ యందు నిధులు కేటాయించి నెలనెలా వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి కార్యదర్శి లింగన్న,హుస్సేన్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మునయ్య, స్వీపర్స్ యూనియన్ నాయకురాళ్లు కుమారి, షాకిర, నాగలక్ష్మి, వెంకటసుబ్బమ్మ,మంజుల భారతి, తదితరులు పాల్గొన్నారు.

## కడపలో అవినీతిలో కుర్రుకుపోయిన సివిల్ సప్లై గోడౌన్స్

● నిదరమత్తు వీడని అధికారులు

కడప సిటీ, జనవరి 29 (శ్రీచక్ర) :



కడప జిల్లాలోని సివిల్ సప్లై మేనేజర్ అవినీతిలో కూరుకుపోయి, సంవత్సరాలు తరబడి ఒకే ప్లేసులో కొనసాగుతున్న పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ను తప్పించాలి అని సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ స్టాకులో అవకతవకలు. స్టాక్ రికార్డులకు, బియ్యం నిల్వలకు కుదరని పొంతన లేదన్నారు. గోడౌన్స్‌లలో వేల క్వింటాళ్ల బియ్యం గోల్ మాల్ అయ్యాయి. ఉద్యోగుల టిఏ,డిఏ బిల్లులకు, హమాలీల పిఎఫ్ డబ్బులు విడుదలకు కక్కుర్తి చూపిస్తున్నారు. జిల్లాలో పౌరసరఫరాల శాఖలో రోజురోజుకు అవినీతి పేరుకుపోతునప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని తక్షణం విజిలెన్స్%డ% ఎన్ ఫోర్స్ మెంట్, ఏసీబీ అధికారులు విచారించి జిల్లా మేనేజర్ ను సాగనంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖలో జరుగుతున్న అవినీతి పై తక్షణమే విచారించాలని, గోడౌన్స్ నుంచి నిత్యావసర సరుకులు డీలర్లకు చేరకుండా బ్లాక్ మార్కెట్ తరలిస్తు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రికార్డులను ఒక మారు జిల్లా విజిలెన్స్ అధికారులు ఏసీబీ అధికారులు కలిసి పరిశీలిస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. జిల్లాలో పాడి రైతుల నుంచి కొనుగోలు చేసే దాన్యం తరుగుల,తేమ రూపంలో పౌరసరపరాల అధికారులు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. గోడోన్ హమాలీలు చనిపోయిన వారి కుటుంబాలకు పిఎఫ్ డబ్బులు ఇవ్వడంలోనూ,60 సం వయసు నిండిన వారి పిఎఫ్ డబ్బులు సెటిల్మెంట్స్ చేయడంలోనూ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వీ. సుబ్బారెడ్డి,వేణుగోపాల్, చంద్రశేఖర్,విజయలక్ష్మి, నగర సహాయ కార్యదర్శి కేసి. బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు భాస్కర్,మునయ్య, లింగన్న,వలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు టిడిపి టికెట్ వీర శివారెడ్డి ప్రకటించడం ఏమిటి




ప్రొద్దుటూరు, జనవరి 29 (శ్రీచక్ర) :

పొద్దుటూరు టిడిపి టికెట్ ప్రవీణ్ కుమార్ ఏపీకే అని మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి ప్రకటించడం చాలా హాస్యాస్పదంగా ఉందని కడప పార్లమెంటరీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని అన్నా క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులు తనతో పాటు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, మాజీ రాజుపాలెం ఎంపిపి మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు వి. ఎస్. ముక్తియార్, టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వున్నారని, వారిలో ఎవరికి టికెట్ ఇవ్వాలనే విషయంపై టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దే తుది నిర్ణయమని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి బలంగా వుందని, కేవలం అభ్యర్థుల మార్పు వలనే ఓటమిపాలవుతోందని, అన్ని వర్గాల మద్దతు టిడిపి కే వుందన్నారు. కానీ ఇటీవల టిడిపి లో చేరిన కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కే టికెట్ కేటాయించిందని, తాను మద్దతిచ్చి గెలిపిస్తానని మాట్లాడటం సమంజసం కాదన్నారు. ప్రొద్దుటూరు టిడిపి టికెట్ ప్రవీణ్ కే అని తమకు ఎటువంటి సందేశాలు రాలేదని, ఇందులో నిజం లేదని స్పష్టం చేశారు. వీర శివారెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలే కానీ కార్యకర్తలను తప్పు దారి పట్టించడం సరి కాదన్నారు. ఈ విషయంలో వారిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పార్టీ అధిష్టానం ప్రొద్దుటూరు అభ్యర్థిని ప్రకటిస్తే అతని గెలుపుకు సమిష్టిగా కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వి. ఎస్. ముక్తియార్, మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, ఖలీల్ బాష, గుర్రప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ : మల్లికార్జున

ప్రొద్దుటూరు, జనవరి 29 (శ్రీచక్ర) :



ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనరుగా వి.మల్లికార్జున సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మి దేవి నాగ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ మల్లికార్జునకు ఆమె అభినందనలు తెలిపారు. అలాగే మున్సిపల్ వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది నూతన కమిషనర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విధులను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. కాగా ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించిన వెంకట. రమణయ్య బదిలీపై గుంతకల్లు కు వెళ్లగా, గుంతకల్లు నుండి మల్లికార్జున బదిలీపై ప్రొద్దుటూరు కు వచ్చారు.

# రంపచోడవరంలో గెలుపెవరిది..?

- ముచ్చటగా మూడోసారి వైసీపీ పాగా వేసేనా..
- టిడిపి విక్టరీ కొట్టనుందా ?
- ఓటరు మైండ్ సెట్ ఎలా ఉండబోతుందో..

**చింతూరు,జనవరి29(శ్రీచక్ర):**

రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది.ఏజెన్సీ ప్రాంతం అంత కలిసి ఓ నియోజక వర్గంగా ఉంటుంది.విస్తీర్ణంలో రాష్ట్రంలోని అతిపెద్ద నియోజకవర్గంగా చెప్పవచ్చు.ఈసారి రంపచోడవరం నియోజకవర్గం లో జరిగే ఎన్నిక రసవత్తరంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్ సీపీ, టిడిపి మధ్య హెూరాహెూరి పోరు ఉంటుందని భావిస్తున్నారు.సిపిఎం,కాంగ్రెస్ పార్టీల ఓటు బ్యాంక్ కీలకంగా మారనున్నట్లు తెలుస్తుంది.గతంలో రంపచోడవరం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలలో పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి.2014లో జరిగిన ఎన్నికలలో వై ఎస్ ఆర్ సి పి తరపున వంతల రాజేశ్వరి, టిడిపి తరఫున సీతంశెట్టి.వెంకటేశ్వరరావు పోటీలో నిలబడ్డారు.ఈ ఎన్నికలు వంతల రాజేశ్వరికి 52,156 ఓట్లు రాగా, సీతంశెట్టి వెంకటేశ్వరరావు కి 43934 ఓట్లు వచ్చాయి.ఈ ఎన్నికలో 8222 ఓట్ల మెజారిటీతో వంతల రాజేశ్వరి విజయకేతనం ఎగురవేసింది.2019లో జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ సిపి అభ్యర్థిగా నాగులపల్లి.ధనలక్ష్మి,టిడిపి అభ్యర్థిగా వంతల రాజేశ్వరి బరిలో దిగారు.ధనలక్ష్మికి 98,318 ఓట్లు రాగా,రాజేశ్వరి కి 59,212 ఓట్లు వచ్చాయి.జనసేన తరపున పోటీ చేసిన పాతంశెట్టి.సూర్యచంద్ర కు 10649 ఓట్లు,కాంగ్రెస్ పార్టీకి 5023 ఓట్లు వచ్చాయి.ఈ ఎన్నికల్లో ధనలక్ష్మి 39106 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అనంత బాబు వ్యూహాలను ప్రత్యర్థులు తట్టుకోగలరా: అనంతబాబు ఏజెన్సీ లోని 11 మండలాలలో గట్టి పట్టున్న నాయకుడు.ఏజెన్సీ మండలాల్లో వైఎస్ఆర్సిపి నాయకులకు,కార్యకర్తలకు అనంతబాబు మాట శిరోధార్యం.రంపచోడవరం నియోజకవర్గంలో అనంతబాబు ఎవరిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టాలి అనుకుంటే వారినే అధిష్టానం పోటీలో నిలుపుతుంది.2014, 2019 లో జరిగిన రంపచోడవరం అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ సిపి విజయదుందుభి మోగించింది అంటే ఆ క్రెడిట్ అంత అనంతబాబుకి దక్కుతుంది.రంపచోడవరంలో ముచ్చటగా మూడోసారి వైయస్సార్సీపి జెండా ఎగిరేలా చేసేందుకు అనంతబాబు వ్యూహ, ప్రతివ్యూహాలు పన్నుతున్నట్లు తెలుస్తుంది. టిడిపి విక్టరీ సాధించేనా: గతంలో రంపచోడవరం నియోజకవర్గం టిడిపికి కంచుకోట అని చెప్పుకుంటారు.టిడిపి ముఖ్య నేతల్లో ఉన్న వర్గపోరు వలన టిడిపి ఈ నియోజకవర్గంలో విజయకేతనం ఎగరవేయలేకపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్య నేతల్లో ఉన్న ఆధిపత్య పోరు వలనే ఎన్నికల్లో టిడిపి చతికిలపడిపోతుందని తెలుస్తుంది. ఈసారి రంపచోడవరంలో ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్ సీపీ, టిడిపి మధ్య హెూరాహెూరీ పోరు తప్పదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఈ ఎన్నికల్లో అనంతబాబు పన్నే వ్యూహ, ప్రతి వ్యూహాలను ప్రత్యర్థి పార్టీలు తట్టుకోగలవా? లేవా?చూడాలి. మూడోసారి కూడా రంపచోడవరం లో వైయస్సార్ సిపి పాగా వేసేలా చేసి,జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇవ్వాలని అనంత బాబు చూస్తున్నట్లు తెలుస్తుంది.అలాగే ఈ ఎన్నికల్లో జనసేన,టిడిపి కలిసి పోటీకి దిగడంతో వైయస్సార్ సిపి విజయ పరంపరకు అడ్డుకట్ట పడవచ్చని పలువురు భావిస్తున్నారు.టిడిపి ముఖ్య నేతలు ఆధిపత్య పోరు తగ్గించుకొని ఐక్యంగా పోరాడితే టిడిపి విక్టరీ సాధించవచ్చు అని పలువురు అంటున్నారు.రానున్న ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గ ఓటర్ మైండ్ సెట్ ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.



## ఏపీ మాల మహానాడు క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**కడప సిటీ, జనవరి 29 (శ్రీచక్ర) :**

ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్య రాజు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ విజయ రామరాజు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముందుగా ఏపీ మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు జాకట విజయ్ శేఖర్ పూల బొకేను కలెక్టర్ కు అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రాలతో క్యాలెండర్ ను చక్కగా ముద్రించారని అభినందించారు. ఏపీ మాల మహానాడు అణ గారిన వర్గాలకు మరింత సేవ చేయాలని సూచించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు విజయ్ శేఖర్ మాట్లాడుతూ సమాజంలోని బడుగు జీవు లకు మాల మహానాడు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ మాల మహానాడు (జాకట విజయ్ శేఖర్ వర్గం) రాయ లసీమ అధ్యక్షులు ఇల్లూరి సురేష్, వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర్, జిల్లా కార్యదర్శి సంజీవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పందీటి శ్రీనివా సులు,నగర అధ్యక్షులు సి.డేవిడ్ సత్యరాజు,నగర మహిళా అధ్యక్షురాలు శిరీష, బీసీ నాయకులు భాస్కర్,లీగల్ అడ్వైజర్ ఓబులేష్, నగర ఉపా ధ్యక్షులు మణి తదితరులు పాల్గొన్నారు.


## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలపై జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బందికి అవగాహన సదస్సు



**భీమవరం, జనవరి 29 (శ్రీచక్ర) :**

త్వరలో జరుగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి నైతికత మరియు మానవ విలువలు, పర్యావరణ విద్య సరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని స్థానిక గ్రంధి వెంకటేశ్వరరావు జూనియర్ కాలేజ్ నందు సోమవారం ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ ఇన్స్పెక్షన్ అధికారి (ఆర్ఐఓ) కె. చంద్రశేఖర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఐ ఓ కె.చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ నైతికత మరియు మానవ విలువలు పరీక్ష ఫిబ్రవరి 2 వ తేదిన, పర్యావరణ విద్య పరీక్ష ఫిబ్రవరి 3వ తేది ఉదయం 10 గం?ల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ రెండు పరీక్షలు ఉత్తీర్ణులయితేనే ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందనీ తెలిపారు. గతంలో ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కాని విద్యార్థులు ఇప్పుడు హాజరు కావచ్చునని తెలియజేసారు. విద్యార్థి ఏ కళాశాలలో విద్యను అభ్యసించుచున్నారో అదే కళాశాలలో ఈ పరీక్షలు రాయవలసి ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులందరూ తప్పనిసరిగా ఈ రెండు పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత చెందవలెనని తెలియజేసారు. మొదటి సంవత్సరం చదివే ప్రతి విద్యార్థి, వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యాలు ఈ పరీక్షల విషయంలో అవగాహన కల్పించి పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి కె.వి. సత్యనారాయణ, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు యమ్. నరసింహామూర్తి, ఎ. రాజ్ కృష్ణ, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం ను సందర్శించిన బిజెపి నాయకులు



**భీమవరం, జనవరి 29 (శ్రీచక్ర) :**

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి ఆదేశాలతో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ సూచనలతో సోమవారం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు నాయకత్వంలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం అసెంబ్లీ నరసాపురం పట్టణం లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం 2 ను సందర్శించినట్లు .ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. విద్యార్థులకు ఇస్తున్న సౌకర్యాలను అక్కడున్న వసతులను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నరసాపురం అసెంబ్లీ కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి రాఘవులు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ మోర్చా ఇన్చార్జి నాగ మోహన్ రావు జిల్లా ఉపాధ్యక్షురాలు అలుగు ప్రమేల జిల్లా ప్రధాన కార్యదర్శి మారంపూడి రాము కార్యదర్శులు ప్రసాదం ఏడుకొండలు ఇంజేటి నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా ఎపిలో రోడ్లు

**గుడివాడ,జనవరి29(శ్రీచక్ర) :**

ఏపీలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని.. కొండకోనల్లో ఉన్నామ అన్నట్లుగా.. నందివాడ మండల రహదారులు ఉన్నాయని గుడివాడ టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము అన్నారు. రాము ఆధ్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో' బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులతో కలిసి ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ... 'అయ్యా ఎమ్మెల్యే ప్రజలను మనుషులుగా గుర్తించు.. ఒక్కసారి రోడ్లపైకి వస్తే ప్రజల కష్టాలెంటే తెలుస్తాయి' అని వెనిగండ్ల రాము అన్నారు.నికిరాని వ్యక్తినా మనం ఎన్నుకున్నది అని ప్రజలందరూ బాధపడుతున్నారని చెప్పారు. చేసిన తప్పు తెలుసుకుని టీడీపీ. జనసేన కూటమికి మద్దతు తెలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## బిసి జయహెూ కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేసిన నాయకులు కార్యకర్తలు



**ప్రత్తిపాడు, జనవరి 29 (శ్రీచక్ర) :**

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా పిలుపు మేరకు ప్రత్తి పాడు మండలం ప్రత్తిపాడు, ఏలూరు, చిన శంకర్ల పూడి, పెద శంకర్ల పూడి గ్రామా లలో జయహెూ బీసీ ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగా తెలుగుదేశం పార్టీ బీసీల కోసం చేసిన కార్యక్రమాలు, వైస్సార్సీపీ బీసీ లకు చేసిన అన్యాయం ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.బీసీ లు అందరూ టీడీపీ కి మద్దత్తు తెలపాలి అని కోరారు.కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు రొంగల సత్తిబాబు..రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మదినే దొరబాబు..రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి పల్లా గోపి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి లొండా లోవ రాజు రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి రోమాల అప్పలరాజు ఇందన ఏసు బాబు చిలక మర్తి వీరభద్రం, జంకల ఫకీర్,దాకారపు కృష్ణ తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

## 5 జి అప్లికేషన్స్‌తో నూతన యాంటీనా రూపొందించిన ఎస్ఆర్‌కెఆర్ ప్రొఫెసర్కు డాక్టరేట్!



**భీమవరం, జనవరి 29 (శ్రీచక్ర) :**

5 జి అప్లికేషన్స్ తో మరింత సమర్థమైన సమాచారాన్ని అందించేందుకు నూతన యాంటీనా రూపకల్పన చేసిన భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణ కాంత్ వర్మ కు కర్ణాటకలోని బెల్గావ్ లో ఉన్న విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో పీహెచ్డీ ప్రధానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల మీటింగ్ హాల్లో కళాశాల సెక్రటేరియట్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణని శాంత వర్మ కృష్ణకాంత్ వర్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ కాంత్ వర్మ మాట్లాడుతూ బెంగళూరులోని నాగార్జున కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఈసీఈ హెడ్ డాక్టర్ కేఎన్ నగేష్ పర్యవేక్షణలో తాను రూపొందించిన " డిజైన్ ఆఫ్ మల్టీ బ్యాండ్ అండ్ వైడ బ్యాండ్ మిమో యాంటీనా ఫర్ సబ్ 6జి హెచ్ జెడ్ 5జి అప్లికేషన్స్" అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ పీహెచ్డీ ప్రసాదం చేసిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ అభివృద్ధికి ఉపయోగపడే పరిశోధనలు చేస్తే భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగ ఉంటుందని ఆ దిశగా యువ అధ్యాపకులు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈసీఈ ఇన్చార్జ్ హెడ్ ప్రొఫెసర్ జీవి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా అశోక్ గౌడ్ ఎన్నిక

**మెదక్,జనవరి29(శ్రీచక్ర) :**

మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఒకటో వార్డ్ కౌన్సిలర్ అశోక్ గౌడ్ ఎన్నికయ్యారు. ఇదివరకటి మున్సిపల్ చైర్మెన్ మురళీ యాదవ్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కొత్త చైర్మెన్ ను ఎన్నుకు నేందుకు మున్సిపల్ ఆఫీసులో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి ఆధ్వ ర్యంలో మీటింగ్ నిర్వహించారు. మీటింగ్‌కు బీజేపీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు గైర్హాజర్ అయ్యారు. బీఆర్ఎస్ కు మెజారిటీగా 9 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మొత్తం మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీలు వెంకట్రాంరెడ్డి, యాదవరెడ్డి మద్దతు కూడా ఉంది. ఈ మేరకు ఒకటో వార్డు కౌన్సిలర్ అశోక్ గౌడ్ ఒక్కరే నామినేషన్ వేయడంతో చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి





**కోట, జనవరి 29 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా కలెక్టర్ల కార్యాలయం వద్ద విశ్రాంత ఉద్యోగులు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ల అసోసియేషన్, నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ కన్షనర్ల అసోసియేషన్ సంఘం నాయకుల చేతుల మీదగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 250 మంది పెన్షనర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయా నాయకులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్నీ డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, 11వ పీఆర్సి అరియర్స్ ను అన్నింటినీ వెంటనే రిలీజ్ చేయాలని, 11వ పిఆర్సి లో తగ్గించిన అడిషనల్ క్వాంటంను తిరిగి యధావిధిగా ఉండునట్లు, 70 సంవత్సరాలు నిండిన వారికి 10%, 75 సంవత్సరాల నిండిన వారికి 15% ను పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డుల ద్వారా అన్ని రకాల వ్యాధులకు, అన్ని గుర్తింపు పొందిన హాస్పిటల్స్ లోనూ వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు. బాలసుబ్రమణ్యం రాష్ట్ర ప్రభుత్వ కన్షనర్ల అసోసియేషన్ సంఘం అధ్యక్షులు గౌస్ భాష, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, సీనియర్ నాయకులు బాబు రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, సీఐటీయూ, జేఏసీ, తదితర సంఘాల నాయకులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నేతను పరామర్శించిన చేజర్ల



**కోవూరు, జనవరి 29 (శ్రీచక్ర) :**

కోవూరు మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంశెట్టి మధుసూదన రావు ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పటల్ లో చికిత్స పొంది, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన ను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి సాలుచింతల లోని వారి నివాసంలో పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని మళ్ళీ తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జొన్నాదుల రవి కుమార్, ఇంటురు విజయ్, ఇందుపురు మురళీకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ దుకాణంపై ఆకస్మిక దాడులు

- ఎస్సై ఇంద్రసేనారెడ్డి



**ఉదయగిరి, జనవరి 29 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలం లోని తిరుమాలపురం గ్రామంలో సోమవారం నాడు స్థానిక ఎస్సై ఇంద్రసేనారెడ్డి బెల్ట్‌షాప్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపు లోకి తీసుకొని సుమారు11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమ మద్యం దుకాణాలు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## డ్రైవర్లుకు.. ఉచిత కంటి పరిక్షలు




**గూడూరు, జనవరి 29 (శ్రీచక్ర) :**

వాహనాల నడిపేవారు జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సునీల్ వెల్లడించారు. గూడూరులో రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఎంవీఐ సునీల్ ప్రారంభించారు. గూడూరు పట్టణంలో రహదారి భద్రత మాస ఉత్సవాలో భాగంగా రవాణా శాఖ అధికారులు డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఎంవీఐ సునీల్ మాట్లాడుతూ రహదారి భద్రత ఉత్సవాల్లో భాగంగా భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని, ఈరోజు డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రహీం, డాక్టర్లు మరియు డ్రైవర్లు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## బాబు షూరిటి - భవిష్యత్‌కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచారం



**గూడూరు రూరల్, జనవరి 29 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని అంబేత్కర్ నగర్ నందు ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ వాళ్ళ సతీమణి సంధ్యా రాణి రేపు అనగా తేది:30.01.24న మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు గూడూరు 1 వ పట్టణం అండర్ బ్రిడ్జ్ కు వెళ్ళే రహదారి కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ఇంటింటికి ప్రచార కార్యక్రమం ప్రారంబిస్తారు. కావున పట్టణ పరిధిలోని నాయకులు కార్యకర్తలు అందరూ తప్పక పాల్గొని జయప్రదం చేయాలని పాశం సునీల్ కుమార్ కోరారు.

## సమస్యలపై పోరాడి సాదించుకుందాం



**బాలాయపల్లి, జనవరి 29 (శ్రీచక్ర) :**

సమస్యలపై పోరాడి సాదించుకుందామని జన సేన వెంకటగిరి సమన్వయ కర్త గూడూరు వెంక టేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం బాలాయపల్లి మండల అధ్యక్షుడు పగడాల వెంకటరమణ ఆధ్వర్యంలో గొట్టికాడు, పాకపూడి గ్రామం లో జనం లోకి జనసేన గడప గడప కి బాబు ష్యురిటి భవిషత్తు గ్యారంటీ ప్రచారం జరిగింది. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గాజు గ్లాస్ సైకిల్ గుర్తు ల కు ఓటు వేసి జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వాలను గెలిపించా లని ప్రజలను కోరారు. గ్రామస్తులు మాట్లాడుతూ త్రాగునీరు, సాగునీరు, తెలుగు గంగా కాలువ కావాలని గ్రామస్తులు కోరారు. సిసి రోడ్డులు, డ్రైనేజీ, అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వలేదన్నారు. అంగ నవాడి స్కూల్ లేదు ఈ గ్రామంలో ఎస్సీ కాలనికి తాగునీటి వసతి లేదు మా గ్రామా నికి శాశ్విత స్మశాన వాటిక లేదు, గ్రామ పెద్దలు తెలియజేయశారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండల అధ్యక్షులు పగడాల వెంకటరమణ, పుల్లూరు గురునాథ్, పగడాల శ్రీహరి ఎల్లంపాటి బాలసుబ్రహ్మణ్యం, కిషోర్, రషీద్, పండు, గురెంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు విశేష స్పందన

**తిరుపతి, జనవరి 29 (శ్రీచక్ర) :**



గాంధీ పురం పంచాయతీ వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షులు గురువారెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన గడపగడప కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గాంధీ పురం పంచాయతీ ధనలక్ష్మి నగర్, గాంధీపురంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి ఇంటింటికి వెళ్లి కరపత్రం అందజేసి, తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆదరించే గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ప్రతి ఇంటి వద్ద కర్పూరహారతులు బట్టి, పుష్పాభిషేకం గుర్తించారు. తమ పంచాయితీని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుపుతున్నారని, ఆయనకు, ఆయన కుమారుడుకు పంచాయతీ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటామని, రాబోవు ఎన్నికల వైఎస్ఆర్సిపి కి పూర్తి మెజార్టీ కట్ట పెడతామని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయాకర్, సర్పంచి మున్నూరు శివ, వైయస్సార్సీపి నాయకులు పాకాల గోపి, వార్డు మెంబర్ శశి కుమార్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిమూలం తీరుపై మండి పడుతున్న బియన్ కండ్రిగ వైసీపీ నేతలు


- పెద్దిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలు ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**తిరుపతి, జనవరి 29 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని బి యన్ కండ్రిగ లో వై యస్ ఆర్ సీపీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ సీపీ సీనియర్ నాయకులు కంచన పుత్తూరు గురవయ్య, మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం మంత్రి పెద్దిరెడ్డి పై చేసిన వ్యాఖ్యలు పై తీవ్రంగా మండి పడ్డారు. అనుచిత వ్యాఖ్యలు ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి గురించి మాట్లాడే అర్హత కూడా ఆది మూలంకి లేదని, ఆయన దయతో ఆయన పెట్టిన బిక్షతో నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే గా గెలిచారని ఆ విషయాన్ని మర్చిపోవద్దని గుర్తుచేశారు. దళితుణ్ణి అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే బి యన్ కండ్రిగ మండలంలో దళితులకు ఏమి చేసావో చెప్పాలని ప్రెస్ మీట్ లో పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో జూనియర్ ఎమ్మెల్యే గా ఒకరిని పెట్టి రాజకీయం చేసిన నువ్వు ఈ రోజు దళితుడిని అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుండాలి అని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో మీరు చేసింది ఏదైనా ఉంది అంటే. అది బి యన్ కండ్రిగ లో మీరు పెట్టిన షాడో ఎమ్మెల్యేనే అడగాలి అని పెద్దిరెడ్డి పై చేసిన వ్యాఖ్యలు సరికావు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఉగ్గుమూడి గురునాధం, గోపాలరెడ్డి, కంచన పుత్తూరు గురవయ్య, సోషల్ మీడియా నియోజక వర్గ కో కన్వీనర్ ప్రసాద్ పాల్, సాయి నాయుడు తలరివెట్టు సర్పంచ్ ప్రసాద్ ,మ్యూనిరత్నం,రాజశేఖర్, కిరణ్ యాదవ్ మధు,కాటూరు రవి,తదితరులు పాల్గొన్నారు.



## దోమలు బెడదని తగ్గించే టిప్?



ఎండాకాలం పొయ్యి వానా కాలం రావటం వల్ల ఇంట్లో దోమలు రావటం ఎక్కువ అయింది. వీటిని అశ్రద్ధ చేస్తే ఖచ్చితంగా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.దోమలను బయటకు తరమటానికి ఇప్పుడు చెప్పే చిట్కా చాలా బాగా పనిచేస్తుంది.ూాూా రాబ్, +ూాణ అఆస్ర్రష్ట్ర ఇలా చాలా రకాల పేర్లతో మార్కెట్లో లభించే దోమల నివారణ మందులను ఎక్కువ కాలం వాడడం వల్ల శ్వాసకోస వ్యాధులు, మానసిక వ్యాధులు తలెత్తే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంది. దోమ కాటు వలన దురద ఇంకా శరీరం పైన దద్దురులు ఎక్కువగా వస్తాయి. కొన్ని సందర్భాలలో ఈ కాట్లు మచ్చలలాగా కూడా ఏర్పడతాయి.అందుకే సహజ సిద్ధమైన మార్గాల్లో మాత్రమే దోమలని తరిమికొట్టడం మంచిది. ఇప్పుడు అందుకు ఒక అద్భుతమైన చిట్కా ఉంది. దాని గురించి మనం ఇప్పుడు తెల్సుకుందాం. ఈ చిట్కా కోసం 5 ఇంగ్రిడియన్స్ చాలా అవసరం అవుతాయి. వేపాకులు 50 గ్రాములు తీసుకొని వాటిని మెత్తని పొడిగా చేసుకోవాలి.ఈ 50 గ్రాముల వెలుల్లి తొక్కలను బాగా ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి.లాంగ్ పెప్పర్ 2, 25 గ్రాముల లవంగాలు ఇంకా పలావ్ ఆకులూ రెండింటిని తీసుకోని మెత్తని పొడిగా గ్రైండ్ చేసుకోవాలి.అలాగే వేపాకుల పొడి,వెల్లుల్లి తొక్కల పొడి,లవంగం,పెప్పర్,పలావ్ ఆకుల పొడి అన్నింటిని బాగా కలిపి నీటిని చేర్చుతూ మెత్తని పేస్ట్ లాగా తయారుచేయాలి.తరువాత ఈ పేస్ట్ ని చిన్న చిన్న దిమ్మలుగా చేయాలి. వీటిని మూడు గంటల పాటు అలాగే ఆరబెట్టాలి. అవి బాగా ఆరాక గాలి చొరబడని డబ్బాలో వేసి వాటిని నిల్వ ఉంచుకోవాలి. ఇక దోమలు ఉన్న ప్రదేశంలో ఒక దిమ్మను పెట్టి వెలిగిస్తే ఆ పొగకు దోమలు చాలా ఈజీగా పారిపోతాయి. ఈ టిప్ ఖచ్చితంగా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.కాబట్టి ఖచ్చితంగా ట్రై చేసి చూడండి. న్యాచురల్ గా వాటిని ఇంట్లో నుంచి తరిమికొట్టండి.

## ఈ డ్రింక్ తాగితే 2 వారాల్లో అధిక బరువు మాయం?

ఇప్పుడు చెప్పే డ్రింక్ ని తాగడం వల్ల పొట్టలో, నడుము చుట్టూ, ఇంకా అలాగే ఇతర శరీర భాగాల్లో పేరుకుపోయిన కొవ్వు కూడా కరుగుతుంది. బరువు తగ్గించడంలో ఈ డ్రింక్ చాలా అద్భుతంగా పని చేస్తుంది. నేటి కాలంలో మనలో చాలా మంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు.మారిన మన ఆహారపు అలవాట్లు ఇంకా జీవన విధానమే ఈ సమస్య బారిన పడడానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. మనల్ని ఎంతగానో వేధించే ఈ అధిక బరువు సమస్య నుండి బయటపడడానికి మార్కెట్ లో లభించే మందులను, పౌడర్ లను వాడుతూ ఉంటాం. వీటిని వాడడం వల్ల బరువు తగ్గకపోగా దుష్ప్రభావాలను మనం ఎక్కువగా ఎదుర్కోవాల్సి వస్తుంది.అధిక బరువు తగ్గాలనుకునే వారు ఇలా మందులను వాడే అవసరం లేకుండా మన ఇంట్లోనే సహజంగా లభించే పదార్థాలతో జ్యూస్ ను తయారు చేసుకుని తాగడం వల్ల ఖచ్చితంగా చాలా మంచి ఫలితాలను పొందవచ్చు. ఈ పానీయాన్ని తాగిన రెండు వారాల్లోనే మన శరీరంలో వచ్చే మార్పును మనం ఈజీగా గమనించవచ్చు. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి బరువు తగ్గేలా చేసే ఈ పానీయాన్ని ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ పానీయాన్ని తయారు చేసుకోవడానికి గానూ మనం మనం ఒక క్యాప్సికంను, ఒక ఇంచు అల్లం ముక్కను వాడాల్సి ఉంటుంది. ముందుగా ఒక గిన్నెలో ఒక గ్లాస్ నీటిని పోసి వాటిని వేడి చేయాలి. ఇందులోనే చిన్నగా తరిగిన క్యాప్సికం ముక్కలను ఇంకా అల్లం ముక్కలను వేసి ముప్పావు గ్లాస్ అయ్యే దాకా మరిగించాలి.తరువాత ఈ నీటిని వడకట్టి అందులో తేనె కలిపి తీసుకోవాలి. ఇలా ప్రతి రోజూ ఉదయం పూట తీసుకోవడం వల్ల మనం చాలా సులభంగా బరువు తగ్గవచ్చు. అయితే షుగర్ వ్యాధి గ్రస్తులు మాత్రం తేనె కలపకుండా తీసుకోవాలి. ఇక క్యాప్సికంలో క్యాలరీలు తక్కువగా ఉండడంతో పాటు మన శరీరానికి అవసరమయ్యే పోషకాలు కూడా చాలా ఉంటాయి. అలాగే శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో క్యాప్సికం చక్కగా పని చేస్తుంది. ఇంకా అలాగే మనం తిన్న ఆహారం కొవ్వుగా మారకుండా చేయడంలో కూడా క్యాప్సికం మనకు సహాయపడుతుంది.ఇంకా అంతేకాకుండా ఈ పానీయాన్ని తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.జీర్ణక్రియ కూడా సక్రమంగా పని చేస్తుంది. అధిక బరువు సమస్యతో బాధపడే వారు ఈ విధంగా క్యాప్సికంతో పానీయాన్ని తయారు చేసుకుని తాగడం వల్ల చాలా మంచి ఫలితాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఈ పండు తింటే ఒత్తిడి ఈజీగా తగ్గుతుంది?


ఈ పండు తింటే ఒత్తిడి ఈజీగా తగ్గుతుంది?ప్రస్తుత కాలంలో చాలా మందికి కూడా ఒత్తిడి అనేది సర్వసాధారణం అయిపోయింది. దానిని నివారించడానికి మనం చాలా చర్యలు తీసుకుంటాము. కానీ అరటిపండు మానసిక సమస్యలను అధిగమించడంలో బాగా సహాయపడుతుందని తెలిస్తే మీరు ఖచ్చితంగా ఆశ్చర్యపోతారు.మీరు ప్రతిరోజూ అరటిపండు తినడం వల్ల శరీరానికి ఖచ్చితంగా చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఎందుకంటే అరటిపండ్లు విటమిన్ దీ6 మంచి మూలం. అరటిపండ్లు విటమిన్ రోజువారీ అవసరాలలో మొత్తం 25 శాతం అందిస్తాయి. ఇంకా ఇది కాకుండా, అరటిపండ్లు తినడం వల్ల మీకు ఖచ్చితంగా 10 శాతం పొటాషియం, విటమిన్ సి ఇంకా మాంగనీస్ అందుతాయి.అయితే అరటిపండ్లు సహజంగా కొవ్వు, కొలెస్ట్రాల్ ఇంకా సోడియం లేకుండా ఉంటాయి. అందుకే వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండులో కెరోటినాయిడ్స్ ఇంకా ఫ్లేవనాయిడ్స్ అనే బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. అవి మీ కంటి ఆరోగ్యానికి చాలా మంచివి. అలాగే గుండె జబ్బులు, ఎన్నో రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.అరటిపండులో 110 కేలరీలు, 30 గ్రాముల పిండి పదార్థాలు ఇంకా 3 గ్రాముల ఫైబర్ ఉన్నాయి. అరటిపండులోని పీచు జీర్ణక్రియను మందగిస్తుంది.అందువల్ల ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. ఇంకా ఇది మీ జీర్ణ ఆరోగ్యానికి మేలు చేసే ఒక రకమైన కార్బోహైడ్రేట్ అనే రెసిస్టెంట్ స్టార్చ్‌ని కూడా కలిగి ఉంటుంది. ఇది చాలా తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని కూడా ఈజీగా తగ్గిస్తుంది. అలాగే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహిస్తుంది.ఈ అరటిపండ్లు పొటాషియం చాలా మంచి మూలం.అరటిపండులో మొత్తం 422ఎమ్ర పొటాషియం ఉంటుంది.పొటాషియం అధికంగా ఉండే ఆహారాన్ని తినడం రక్తపోటును నియంత్రించడంలో చాలా బాగా సహాయపడుతుంది. అలాగే ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా ఈజీగా తగ్గిస్తుంది. ఇది మీ రోజువారీ పొటాషియం అవసరాలలో 10 శాతం దాకా తీరుస్తుంది.

# రాత్రిళ్లు తల స్నానం చేస్తున్నారా..?

ప్రస్తుత రోజుల్లో చాలామంది బిజీ బిజీ షెడ్యూల్ వల్ల రాత్రి సమయంలో తలస్నానం చేస్తూ ఉంటారు. డ్యూటీ అయిపోగానే ఇంటికి వచ్చి స్నానం చేసి అలాగే పడుకొని నిద్రపోతూ ఉంటారు.తల స్నానం చేయడం మంచిదే కానీ ముఖ్యంగా రాత్రి సమయంలో తలస్నానం చేసేవారు కొన్ని రకాల విషయాలను గుర్తించుకోవడం తప్పనిసరి. మరి రాత్రిపూట తల స్నానం చేసేవారు ఎటువంటి విషయాలను గుర్తుంచుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. రాత్రులు తలస్నానం చేయడం వల్ల తల తడిగా ఉన్నప్పుడే పడుకుంటారు. అయితే, తడి జుట్టు త్వరగా ఊడుతుంది. పడుకున్న సమయంలో అటు ఇటూ తిరుగుతూ ఇష్టమైన పొజిషన్‌లో పడుకుంటారు. దీంతో జుట్టు ఎక్కువగా చిక్కుబడి జుట్టు ఎక్కువగా ఊడిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

చాలా మంది ఉదయం వేళల్లో తలస్నానం చేసేందుకు టైమ్ లేదని సాయంత్రం సమయాల్లో చేస్తుంటారు. దీని వల్ల ఉదయానికి తల ఆరుతుంది. చక్కగా టైమ్‌కి తయారై వెళ్లవచ్చు. అనుకుంటారు. కానీ, ఇది అంత మంచిది కాదు. ఎందుకంటే ఇలా స్నానం చేయడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. అదేవిధంగా తలస్నానం చేసి రాత్రి పడుకున్నప్పుడు తలగడ, బెడ్‌కి వెంట్రుకలు ఎక్కువగా అంటుకుంటాయి.దీంతో అవి కూడా తడిగా మారి బ్యాక్టీరియా ఎక్కువగా తయారవుతుంది. దీంతో జుట్టు సమస్యలు మరింత తీవ్రం అవుతాయి. దీంతో పాటు తడి జుట్టుతో రాత్రి వేళల్లో పడుకున్నప్పుడు జుట్టు మొత్తం ముద్దలా తయారవుతుంది. కాబట్టి తలస్నానం ఉదయం వేళల్లోనే చేయడం మంచిది. రాత్రి సమయాల్లో తలస్నానం చేసి పడుకోవడం వల్ల అలర్జీలు పెరిగి తలసమస్యలు ఎక్కువగా మారతాయి.


ఎందుకంటే తలస్నానం చేయడం వల్ల జుట్టు



తేమగా ఉండి చుండ్రు, జుట్టురాలడం, ఇన్ఫెక్షన్స్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇవన్నీ జుట్టు ఊడిపోవడానికి కారణంగా మారతాయి. రాత్రి సమయంలో స్థానం చేయడం వల్ల కేవలం జుట్టుకు సంబంధించిన సమస్యలు మాత్రమే కాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. రాత్రి రాత్రిపూట తల స్నానం చేయడం వల్ల మైగ్రేన్, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. సైనస్ ఉన్నవారికి కూడా ఇది అంత మంచిది కాదు.

## తెలంగాణ ఆధ్యాత్మిక యాత్ర షురూ..!

ప్రయాణికుల కోసం ఐఆర్‌సీటీసీ అనేక ఆఫర్లను ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా స్పిరిచ్యువల్ తెలంగాణ టూర్ కు శ్రీకారం చుట్టింది. ఈ టూర్ 3 రాత్రులు, 4 రోజుల పాటు ఈ ఆధ్యాత్మిక యాత్ర సాగుతుంది.ఈ టూర్ ప్రతి ఆదివారం, సోమవారం, బుధవారం, గురువారం, శనివారం అందుబాటులో ఉంటుంది. ఆగస్టు 28వ తేదికి గానూ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. టూర్ ప్యాకేజీలో భాగంగా హైదరాబాద్‌లోని పలు పర్యాటక ప్రాంతాలతో పాటు శ్రీశైలం, యాదాద్రి క్షేత్రాలు కూడా కవర్ అవుతాయి. ఈ టూర్ ప్యాకేజీలో యాదాద్రి, చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, లుంబినీ పార్కు, బిర్లా మందిర్, గోల్కొండ కోట వంటి ప్రదేశాలను చూడొచ్చు. మొదటి రోజు హైదరాబాద్‌లోని రైల్వే స్టేషన్ల దగ్గర ఐఆర్‌సీటీసీ వాహనం యాత్రికులను పిక్ చేసుకుంటుంది. తర్వాత బ్రేక్‌ఫాస్ట్ చేసి చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, లుంబినీ పార్క్ చూసి.. రాత్రికి హోటల్‌లో స్టే చేస్తారు. రెండో రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి శ్రీశైలం బయలుదేరతారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. ఆ రోజురాత్రి హోటల్‌లో స్టే చేస్తారు. మూడో రోజు బిర్లామందిర్, గోల్కొండ కోట, స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ చూస్తారు. రాత్రికి హైదరాబాద్‌లో హోటల్‌లో బస చేయాలి. ఇక నాలుగోరోజు ఉదయం యాదాద్రి బయల్దేరతారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నాక సురేంద్రపురి విజిట్ ఉంటుంది. ఆ తర్వాత యాత్రికుల్ని హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ల దగ్గర డ్రాప్ చేయడంతో టూర్ ముగుస్తుంది. ప్యాకేజీలో భాగంగా ఏసీ వాహనం, ఏసీ హోటల్ స్టే, బ్రేక్‌ఫాస్ట్, ట్రావెల్ ఇన్సూరెన్స్ వంటివి కవర్ అవుతాయి. ప్యాకేజీ ధరలు సింగిల్ ఆక్యుపెన్సీకి రూ.37,200, డబుల్ ఆక్యుపెన్సీకి రూ.19,530, ట్రిపుల్ ఆక్యుపెన్సీకి రూ. 14,880 గా ఉన్నాయి.



## పెరుగుతో ఇలా చేస్తే జుట్టు రాలే సమస్య తగ్గటం ఖాయం


జుట్టుకి సంబందించిన సమస్యలు రాగానే మనలో చాలా మంది మార్కెట్ లో ఏ ప్రొడక్ట్స్ ఉన్నాయా అని ఆలోచిస్తారు. కానీ మన ఇంటిలో మన ఇంటి చుట్టుపక్కల ఏమి ఉన్నాయో అనే ఆలోచన రాదు. కానీ వాటిలో ఉన్న లక్షణాలు జుట్టు సమస్యలకు మంచి పరిష్కారం అని చెప్పవచ్చు. తలలో దురద,చుండ్రు,జుట్టు రాలే సమస్య వంటి వాటిని తగ్గించుకోవటానికి ఖరీదైన నూనెలు,క్రీమ్స్ వాడవలసిన అవసరం లేదు. మనకు ఇంటిలో సులభంగా అందుబాటులో ఉండే వస్తువులతో సులభంగా తగ్గించుకోవచ్చు. దీని కోసం కేవలం మూడు ఇంగ్రిడియన్స్ మాత్రమే ఉపయోగిస్తున్నాం.దీని కోసం ఒక బౌల్ లో రెండు స్పూన్ల పెరుగు, ఒక స్పూన్ శీకాయ పొడి, ఒక స్పూన్ ఆలోవెరా జెల్ వేసి బాగా కలిపి జుట్టు కుదుళ్లు,మాడు నుంచి కుదుళ్ల వరకు బాగా పట్టించాలి. అరగంట అయ్యాక రెగ్యులర్ గా వాడే షాంపూతో తలస్నానం చేయాలి. ఈ విధంగా వారంలో రెండు సార్లు చేస్తే తలలో దురద,చుండ్రు, జుట్టు రాలే సమస్య తగ్గుతాయి. పెరుగు తల మీద ఎటువంటి ఇన్ ఫెక్షన్ రాకుండా చేస్తుంది. శీకాయ జుట్టు రాలటం, చుండ్రు సమస్యను తగ్గించటమే కాకుండా జుట్టు మృదువుగా కాంతివంతంగా ఉండేలా చేస్తుంది. ఆలోవెరా మాడు మీద ఇన్ ఫెక్షన్ తగ్గిస్తుంది. చుండ్రు సమస్య,జుట్టు రాలే సమస్యను తగ్గిస్తుంది. ఈ చిట్కా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.



## ముఖం మీద జిడ్డు ఎక్కువగా ఉంటుందా..

కొంత మంది చర్మం చాలా జిడ్డుగా ఉంటుంది. ఎన్ని సార్లు ముఖం కడిగినా.ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే ముఖం జిడ్డు గానే ఉంటుంది. ఈ జిడ్డు కారణంగా మొటిమలు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ వంటి సమస్యలు చాలా ఇబ్బందిని కలిగిస్తాయి.జిడ్డు తగ్గితే ఇటువంటి సమస్యలు కూడా ఉండవు. ఇప్పుడు చెప్పే చిట్కాలను ఫాలో అయితే ముఖం మీద జిడ్డు తగ్గి చర్మం చర్మం తాజాగా, కాంతివంతంగా ఉంటుంది. వంటింటిలో ఉండే కొన్ని వస్తువులను ఉపయోగించి చాలా సులభంగా జిడ్డును తొలగించుకోవచ్చు. ముఖం మీద జిడ్డును తొలగించటానికి పెరుగు చాలా సహాయపడుతుంది.

పెరుగులో ఉన్న పోషకాలు చర్మాన్ని లోతుగా శుభ్రం చేస్తుంది. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ మృత చర్మ కణాలను తొలగిస్తుంది. ఒక బౌల్ లో రెండు స్పూన్ల పెరుగు,పావు స్పూన్ కాఫీ పొడి, పావు స్పూన్ పసుపు వేసి బాగా కలిపి ముఖానికి రాసి పది నిమిషాలు అయ్యాక శుభ్రం చేసుకోవాలి. కాఫీలో ఉన్న లక్షణాలు చర్మం మీద అదనంగా ఉన్న నూనెను తొలగిస్తుంది. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేషన్ గుణాలు వాపు, మంటను తగ్గించటమే కాకుండా చర్మ చాయను మెరుగుపరుస్తాయి. వారంలో రెండు సార్లు ఈ ప్యాక్ వేసుకుంటే చాలా మంచి పలితాన్ని



పొందవచ్చు.అరటిపండు కూడా ముఖం మీద జిడ్డును తొలగించటానికి సహాయపడుతుంది. ఒక బౌల్ లో అరటిపండు గుజ్జు వేసి దానిలో రెండు స్పూన్ల ఓట్స్, ఒక స్పూన్ పాలు వేసి బాగా కలిపి ముఖానికి రాసి పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ విధంగా వారంలో రెండు సార్లు వేసుకుంటే మంచి పలితం ఉంటుంది.

# మరింత చురకుగా సమంత

అగ్ర నటీమణుల్లో ఒకరైన సమంత ఎయిర్ పోర్టు నుండి వస్తున్నప్పుడో, వెళుతున్నప్పుడో ఫోటోలు సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ఉంటాయి. సమంత మయోసిటిస్ అనే వ్యాధితో బాధపడుతూ అందుకోసమని ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్న సంగతి కూడా తెలిసిందే. ఆమె చివరి సినిమా 'ఖుషి' విడుదలైంది, ఆ తరువాత ఆమె సినిమాలు ఏమీ కొత్తవి ఒప్పకోలేదు, కానీ నిర్మాతగా కొన్ని సినిమాలు చేస్తాను అని చెప్పారు. ఈమె చెయ్యాల్సిన సినిమా ఒకటి ఇప్పుడు శృతి హాసన్ చేస్తున్నారు. అంటే సమంత ఇప్పట్లో సినిమాలు చేసే పరిస్థితి కనిపించడం లేదు అని తెలుస్తోంది. అయితే ఇంతకీ సమంత మళ్ళీ వెండితెర మీద కనిపించదా, అనే సందేహం కూడా ఆమె అభిమానుల్లో చోటుచేసుకుంటోంది. ఎందుకంటే ఆమె చివరి సినిమా 'ఖుషి' గత సంవత్సరం సెప్టెంబర్ 1న విడుదలైంది. ఆ సినిమా విడుదలవ్వకముందే సమంత అమెరికా వెళ్లి అక్కడ విశ్రాంతి తీసుకుంది. మళ్ళీ ఇండియా వచ్చింది, ఇక్కడ సినిమాలు చెయ్యడం లేదు కానీ, చాల చురుకుగా సామజిక మాధ్యమాల్లోనూ, అలాగే కొన్ని షోస్ లో కనపడుతూ అభిమానులను అలరిస్తున్నారు.



# ఊరిపేరు భైరవకోన విడుదల తేదీల్లో మార్పు




సంక్రాంతి పండగ నాడు నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. అయితే అప్పుడు ఐదో సినిమా రవితేజ నటించిన 'ఈగల్' కూడా విడుదలవ్వాల్సి వుంది కానీ, నిర్మాతల మండలి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ ఆ సినిమా నిర్మాతల మధ్య సయోధ్య కుదిర్చి 'ఈగల్' సినిమాని వాయిదా వేసుకోమని చెప్పారు. అప్పుడు పోటీ లేకుండా చేస్తామని కూడా ఆ సినిమా నిర్మాతకి హామీ ఇచ్చారు. తరువాత 'ఈగల్' ఫిబ్రవరి 9న విడుదల చెయ్యాలని నిర్ణయించుకొని ఆ తేదీని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థ. తరువాత సందీప్ కిషన్ తన సినిమా 'ఊరి పేరు భైరవకోన' అనే సినిమాని ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాకి నిర్మాత రాజేష్ దండా, దర్శకుడు విఐ ఆనంద్. ఇది ఒక ఫాంటసీ నేపథ్యంలో తీసిన సినిమా. ఈ సినిమా ప్రచారాలు కూడా మొదలెట్టేసారు, ఫిబ్రవరి 9 తప్పితే మాకు ఇంకా వేరే తేదీ లేదు విడుదల చెయ్యడానికి అని కూడా ఒక ప్రచార ఈవెంట్ లో చెప్పేసాడు సందీప్ కిషన్. ఇది తెలిసి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ కొన్ని రోజుల క్రితం, నిర్మాతల మండలికి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ కి ఒక లేక రాశారు. అందులో తన సినిమా 'ఈగల్' విడుదలప్పుడు పోటీ లేకుండా చేస్తామని మాటిచ్చారు, ఆ మాట నిలబెట్టుకోండి అని చెప్పారు. అందుకోసమని ఈరోజు నిర్మాతల మండలి, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ సమావేశం నిర్వహిస్తున్నారు. అందులో 'ఊరు పేరు భైరవకోన' సినిమా విడుదల వాయిదా వేసుకోమని ఆ సినిమా నిర్మాతకి చెపుతారని తెలిసింది. అతను కూడా ఇంకో కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారని కూడా తెలిసింది.



# నటి కీర్తి సురేశ్‌కు భారీ ఫ్యాన్స్ ఫాలోయింగ్

మహానటి సినిమాతో దేశవ్యాప్తంగా బాగా క్రేజ్ తెచ్చుకున్న కీర్తి సురేష్ కెరీర్ ఒక్క అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనుకకు అన్నట్లుగా ఉంది. 2023లో తెలుగులో దసరా, భోళా శంకర్ రెండు సినిమాలు, తమిళంలో మామన్నన్ అనే మూడు సినిమాలు చేయగా ఈ యేడు తెలుగులో ఇప్పటికీ ఒక్క సినిమా కూడా సంతకం చేయకపోవడం గమనార్హం. గర్ల్ నెక్ట్స్ డోర్ వంటి క్యారెక్టర్లతో మొదలు పెట్టి నిత్యం వైవిధ్యభరిత పాత్రలను చేసుకుంటూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బాలీవుడ్ మీద దృష్టి పెట్టింది. ఇప్పటికే తేరి అనే తమిళ సినిమా బాలీవుడ్ రిమేక్ బేబీ జాన్‌లో వరుణ్ దావన్‌తో కలిసి నటిస్తుండగా, ఓ వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది. అదే విధంగా తమిళంలో రఘు తాత, రివాల్వర్ రిటా, సైరెన్, కన్నివేడి వంటి నాలుగు చిత్రాలలో నటిస్తోంది కీర్తి సురేష్ . ఇప్పటివరకు సౌత్ ఇండియా అన్ని ఇండస్ట్రీలలోను మంచి పాపులారిటీని సంపాదించుకున్న ఈ నటికి ఫ్యాన్ బేస్ భారీగానే ఉండగా సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటుంది. అయితే ఈ ఫ్యాన్స్ విషయంలోనే తాజాగా ఓ వార్త నెట్టింట బాగా వైరల్ అవుతున్నది.విషయానికి వస్తే.. కృష్ణ అనే ఓ వీరాభిమాని కీర్తికి డైహార్డ్ ఫ్యాన్. ఈ క్రమంలో కీర్తికి సోషల్‌మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో ఇప్పటివరకు 233 లేఖలు రాయడమే కాకుండా వాటికి రిప్లై ఇవ్వాలని చాలాసార్లు కోరాడు. చివరకు 234వ లెటర్‌కు స్పందించిన కీర్తి ఇంత ఆలస్యంగా సమాధానం ఇచ్చినందుకు క్షమాపణలు కోరింది. మీలాంటి అభిమాని నాకు లభించడం నా అదృష్టం అని, ఆ నెంబర్ నాకు ఫాంటసీ నెంబర్ అని చెప్పి తన అభిమానిని ఖుషీ చేసింది. సడన్‌గా కీర్తి ఓ ఫ్యాన్ కామెంట్స్‌ను చదివి సమాధానం ఇవ్వడంతో ఆమె ఫ్యాన్స్ చాలా హ్యాపీగా ఫీలవుతూ ఆమె ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తున్నారు.

